ఆమె ఎవరు?

వసుంధర

నేను దిగులుగా కుర్చీలో కూర్చుని ఆలోచిస్తున్నాను. నిన్న సంఘటన ఇంకా నా మనసును దొలుస్తూనే ఉంది. అంతర్జా తీయ స్మగ్లర్ రామూని ప్రాణాలతో పట్టుకునే అవకాశం చూస్తూండగానే జారిపోయింది.

అపరాధ పరిశోధన నాకు హాబీ. ఎన్నో పర్యాయాలు ఎన్నో కేసులలో పోలీసులకు నేను సహాయపడి ఉన్నాను. నాకు లభించి అనేక విజయాల కారణంగా—వృత్తి రీత్యా నేను డిటెక్టివ్ కానప్పటికీ ప్రజలలో నేను డిటెక్టివ్ రాజుగా పేరు పడ్డాను.

స్మగ్లర్ రామూ విషయంలో నేను చాలాకాలంగా ఆసక్తి చూపిస్తూ వస్తున్నాను. అతగాడివద్ద ఎన్నో రహస్యాలు లా వలసి ఉన్న కారణంగా పోలీసులతన్ని ప్రాణాలతో పట్టుకోవాల

న్దిశ్యంతో ఉన్నారు. అందువల్ల ఎన్నో పర్యాయాలు రామూ మాకీ లభించినా నేనతన్ని విచిత్ర పరిస్థితులలో వదిలిపెట్ట ుసి వస్తూ ఉండేది.

కానీ నిన్నటి దినం అనుకోకుండా చాలామంచి అవకాశం ్చింది. అజంతా హోటల్‌లో టిఫిన్ చేస్తూండగా నేను పరిచితమైన కంఠ స్వరాన్ని వినడం జరిగింది. అది రామూ ని నాకు తెలుసు. అటువైపుగా చూసి మారువేషంలో ఉన్న మూని గుర్తింప గలిగాను.

ఒకసారి విన్న కంఠస్వరాన్ని నేనో పట్టాన మరచిపోలేను. నాకు దేవుడిచ్చిన శక్తి యేమోననిపిస్తుంది. ఆ శక్తితో ్పుడు నేను రామూని గుర్తించడం జరిగాక వెంటనే అక్కడి ుచి లేచి హోటల్ కౌంటర్ వద్ద నున్న టెలిఫోన్ దగ్గ ు నడిచాను.

నాకు వెంకట్రావని ఒక స్నేహితుడున్నాడు. ఇటువంటి స్థితులలో పోలీసులకు ఫోన్ చేయవలసి వచ్చినపుడు నేను ాధారణంగా కోడ్ భాషలో వెంకట్రావ్‌కు ఫోన్ చేస్తాను ుదవలసిన సమాచారం అతని ద్వారా పోలీసులకు జేరుతుంది. ్పుడు నేను రామూ ఇక్కడ ఉన్న విషయమూ అర్జంటుగా ుసులు ఇక్కడకు రావలసి ఉంటుందన్న విషయమూ వెంకట్రా ు ఫోన్‌చేసి చెప్పాను. ఆ తర్వాతనుంచి రామూని ఓ కంట పెడుతున్నాను. రామూ అప్పటికి ఓవల్టిన్ తాగుతున్నాడు.

పాపం, రామూ ఓవల్టిన్ చాలాసేపే తాగాడు. అతనికి మరి ోటల్‌తో పని ముగిసినట్లుంది. తన స్నేహితుడితో పాటు ుటర్‌దాకా నడిచి వచ్చాడు. బిల్లు తనే ఇచ్చాడు. బయటకు వటోతున్నాడు. నాకు కంగారు పట్టుకుంది. పోలీసులు ్న్న జాడలేదు. రామూని పట్టుకోడానికి ఇంతకుమించిన

అపూర్వావకాశం మళ్ళీ రాకపోవచ్చు. తన నెవరూ గుర్తుపట
ఉండరన్న ధీమాలో ఉన్నట్లున్నాడు రాము.

నేను హడావుడిగా వెళ్ళి హోటల్ గుమ్మం దగ్గర రాము
అటకాయించి — "హలో కామేశ్వరరావ్ – ఎన్నాళ్ళయిం
వూరొచ్చి?"– అంటూ పలకరించాను. రాముా స్నేహితు
రాముని కామేశ్వరరావ్ అని పిలవడం నేను విని ఉన్నాను.

రాముా ముఖంలో ఆశ్చర్యం కనబడింది. అతను నావంక
అదోలా చూసి—"సారీ—మీరెవరో నేను గుర్తుపట్ట లేకుండ
ఉన్నాను—"అన్నాడు.

నేను నవ్వి—"అదేమిటోయ్—గుర్తు పట్టలేకపోవడానికి
మన్నా మారు వేషంలో ఉన్నానా? నేను—రాజాని. అంతా న
డిటెక్టివ్‌రాజా అని కూడా అంటారు—" అన్నాను. అదే స
యంలో దూరంగా వస్తున్న పోలీస్‌వాన్ నాకళ్ళబడింది.

రాముా నన్ను గుర్తు పట్టినట్లున్నాడు. పోలీస్ వాన్‌కూ
అతన్ని కళ్ళ బడ్డట్టుంది. మాట్లాడకుండా అతను వెన
తిరిగి త్వరత్వరగా హోటల్‌లోనికి అడుగులు వేశాడు.

సరిగ్గా అప్పుడే పోలీస్‌వాన్ హోటల్‌ముందు ఆగిం
ఇన్‌స్పెక్టర్ స్వామి నా దగ్గరకు వచ్చి విష్ చేశాడు. అప్ప
రాముా స్నేహితుడి చేయి నా చేతిలో ఉంది. నేను హ
వుడిగా ఇన్‌స్పెక్టర్‌తో—"ఇతను స్మగ్లర్ రాముా స్నేహితు
హడావుడిగా అలాపోతున్న అతనే స్మగ్లర్ రాముా—"అన్నా
అని నేను ముందుకు కదిలాను. అనుకోకుండా కలిసివచ్చిన
అవకాశంతో రాముా స్మగ్లింగ్ నేరానికి స్వస్తి వాచకం పలికి
లని నాకు చాలా కోరికగా ఉంది.

రాముా హోటల్ మొదటి అంతస్తుకు మెట్లు

ెడుతున్నాడు. నేనూ వెళ్లాను. రామూ పరుగెత్తాడు. నేనూ పరుగెత్తాను. సరిగ్గా పదిహేను మెట్లయినా ఎక్కానోలేదో నాకు విపరీతంగా కళ్లు తిరగడం మొదలైంది. నేనింక అడుగు ముందుకు వెయ్యలేక పోయాను. అందిన ఊతాన్ని పట్టుకొని కొద్ది క్షణాల పాటు అలాగే ఉండిపోయాను.

నిజానికి రామూ నాకు చేతివాటు దూరంనుండి తప్పించు ున్నాడు. అతనివంటి సమర్థుడికి ఇప్పుడు నేనిచ్చినంత సమ యం చాలా ఎక్కువ. అయినా ఆశ చావక నేను నెమ్మదిగా మెట్లు ఎక్కి పై అంతస్తుకు వెళ్లాను. రామూ ఇంకా పైకే ెళ్లంటాడని నాకు తెలుసు. అందుకే నేను కాస్త నెమ్మదిగా ుయినప్పటికీ మూడంతస్థులు దాటి భవనం పైభాగానికి చేరు ున్నాను. అక్కడ రామూ ఉన్నాడు. అతను తప్పించుకునే ార్గం కోసం అన్వేషిస్తున్నట్లున్నాడు. బహుశా ఈ పాటికి వనం చుట్టూ పోలీసులు కాపలాకాసి ఉంటారు.

రామూ నన్ను చూశాడు. "మిస్టర్ రామూ—మర్యాదగా ొంగిపో—" అన్నాన్నేను.

రామూ అదోలానవ్వి—"ఇంతసులభంగా గుర్తించ బడతానని నెన్నడూ అనుకోలేదు. కానీ నన్ను పట్టుకోవడం నీ వల్ల దు—" అంటూ నాలుగడుగులు వెనక్కి వేశాడు. రామూ ం చేయబోతున్నాడో నాకు తెలిసింది. కానీ అతన్ని నేను పలేను. అతనికీ, భవంతిఅంచుకూ ఉన్న దూరంకంటె ాకూ, అతనికీ మధ్యనున్న దూరం చాలా ఎక్కువ.

అనుకున్న విధంగా అతని స్మగ్లింగ్ జీవితంతోపాటు అను ని విధంగా అతని జీవితానికి కూడా స్వస్తి వాచకం పలికించ ం కేవలం నాకారణంగా నిన్నటి దినం జరిగింది.

రామూ వెనుక నా బదులు మరెవరైనా పడి ఉంటే—

బహుశా రామూ ప్రాణాలతో పట్టుబడి ఉండేవాడేమో? నే నెంతో విచారంగా ఉన్న విషయం గమనించిన ఇన్‌స్పెక్టర్ స్వామి నా భుజంతట్టి—"విచారించకు మిస్టర్ రాజా! దేశానికి చీడపురుగులా పట్టిన ఒక స్మగ్లర్ నాశనం కావడానికి సహక రించావు. వాడిని ప్రాణాలతో పట్టుకోలేక పోయినందుకు విచారించవలసిన అవసరంలేదు—" అన్నాడు.

కానీ నా బాధ వేరు. రామూని అంతం చేసే అవకాశాలు ఇదివరలో కూడా ఒకటి రెండు పర్యాయాలు నాకు లభించాయి. అతన్ని ప్రాణాలతో పట్టుకు తీరాలన్నదే నా ఆశయం. అది ఈ రోజు చేతివాటు దూరంలో తప్పిపోయింది.

అవును—నిజంగా చేతివాటు దూరమే! అంతే దూరంలో అతనుండగా నాకు కళ్ళు తిరిగాయి. రామూ తప్పించుకున్నా డన్న వ్యధకంటె కూడా ఈ కళ్ళు తిరగడం నాకు చాలా విచారాన్ని కలిగిస్తోంది.

ఇటువంటి జబ్బొకటి నాకున్నదని అంతవరకూ నేను గుర్తించనేలేదు. నిన్నరాత్రి నన్ను నేను పరీక్షించుకున్నాను. వేగంగా మెట్లు ఎక్కితే నాకు కళ్ళు తిరుగుతాయి. అంతేకాదు. సుమారు ఏడెనిమిదడుగుల ఎత్తుమీద నిలబడి కిందకుచూస్తే నాకు కళ్ళు తిరుగుతాయి. ఆ తిరగడం సామాన్యంగాఉండదు. కొద్ది క్షణాలపాటు నాకు స్పృహ తప్పిన పరిస్థితిలాంటిది ఏర్ప డుతుంది. ఈ వివరాలన్నీ నిన్న రాత్రి తొమ్మిది గంటల ప్రాంతాల ఒక పత్రికా విలేఖరికి వివరించి చెప్పాను. రామూ కేసు విషయంలో ఆ విలేఖరి కొన్ని ప్రత్యేక వివరాలు ప్రచు రించాలని నన్ను ఇంటర్వ్యూ చేయడానికి వచ్చాడు. ఆ పేపర్లో ఈ రోజు అప్పుడే ఆ వివరాలన్నీ అచ్చయ్యాయి. అవి చదువు కుంటూంటే నాకు మరింత దిగులు కలుగుతోంది.

2

"లోపలకు రావచ్చు"—అన్నాను నేను.

తలుపు తోసుకుని ఒకతను లోనికి వచ్చాడు. ముఖం పరిచితమైనదిగా నాకు తోచలేదు. "నా పేరు శోభనాద్రి—" అన్నాడతను తన్ను తాను పరిచయం చేసుకుంటూ.

"నమస్కారం. కూర్చోండి!" అంటూ అతనికి కుర్చీ చూపించాను.

"స్మగ్లర్ రామూని గుర్తించడంలో మీరు చూపిన ప్రతిభ అసామాన్యం. మిమ్మల్ని అభినందించాలని వచ్చాను—" అన్నాడు శోభనాద్రి.

"చాలా థాంక్స్. కానీ అతగాడిని ప్రాణాలతో గనక పట్టు కోగలిగితే మీ పొగడ్త నాకు నిజమైన ఆనందాన్ని కలిగించి ఉండేది—" అన్నాను మళ్ళీ కాస్త దిగాలుపడి.

అతను అదోలా నవ్వి ఊరుకున్నాడు. నేనే మళ్ళీ అన్నాను—"నా సమర్థత మీద నమ్మకంతో ఇన్‌స్పెక్టర్ స్వామి నన్ను రామూ వెంట పడనిచ్చాడు. తను రామూ స్నేహితుడిని కస్టడీ లోకి తీసుకుని భవనం చుట్టూ పకడ్బందీగా కాపలా ఏర్పాట్లు చేస్తూ ఉండిపోయాడు. రామూ దగ్గర ప్రాణం తీసుకునే విష పదార్థాలుకూడా ఏమీ ఉన్నట్లు లేవు. అందుకే అతను భవనం మీంచి దూకి ప్రాణాలుతీసుకున్నాడు. అతని వెంట పడ్డప్పుడు కళ్ళుతిరగడం జరగనట్లయితే అతన్ని నేను తప్పక ప్రాణాలతో పట్టుకోగలిగి ఉండేవాడిని".

"అన్ని వివరాలూ నేను పేపర్లో చదివాను. రామూలాంటి వాడిని ప్రాణాలతో పట్టుకోడానికి అది నిజంగా గొప్ప అవకాశం. ఏమైతేనేం రామూ ఇక లేడు. కానీ మీకు ఆ సమయంలో అలాకళ్ళు తిరగడం చాలా ఆశ్చర్యంగాఉంది. అది మీలోని

లోపమా? లేక రాముా వేసిన మంత్రమా?—అన్నది నాకు తెలడంలేదు."

"అది నాలోని లోపమే—" అన్నాను నేను.

శోభనాద్రి లేచి నిలబడ్డాడు— "ఉదాహరణకు ఈ టేబిల్ మీద ఒక కుర్చీపెట్టి దానిమీద మీరు నిలబడి క్రిందకు చూశా రనుకోండి అప్పుడుకూడా మీకు కళ్ళుతిరుగుతాయా? పేపర్లో చదివాననుకోండి. అయినా నమ్మలేకుండా ఉన్నాను "

నేనుమౌనంగా అతనివంక చూశాను—"మీరు పేపర్లో చదివినది అక్షరాల నిజం. వేగంగా మెట్లు ఎక్కినా ఏడెనిమిద డుగుల ఎత్తు పైనుంచి క్రిందకు చూసినా నాకు కళ్ళు తిరిగి ఇంచుమించు స్పృహతప్పిన స్థితి వస్తుంది. అయితే మీరీ ప్రశ్న ఎందుకడుగుతున్నారో నాకర్థం కాలేదు."

శోభనాద్రి మళ్ళీ కూర్చున్నాడు—"కేవలం కుతూహలం తప్పించి మరే కారణముాలేదు—" అని ఒక్క క్షణం ఆగి నెమ్మదిగా—"మీవల్ల నాకో సహాయం కావాలి—" అన్నాడు.

"ఎటువంటి సహాయం?"

శోభనాద్రి నవ్వాడు—"కేవలం మీరు తప్ప మరెవ్వరూ పరి ష్కరించలేని సమస్యను పరిష్కరించడంలో సహాయం."

"మీరు చాలా చమత్కారంగా మాట్లాడతారు"—అన్నాను ఆనందాన్ని దాచడానికి ప్రయత్నిసూ —" ముందు మీ సమస్య విని మీ ప్రశంసకు నేనర్హుడినోకానో తెల్సుకుంటాను."

"నా భార్య ప్రవర్తన ఇటీవల చాలా విచిత్రంగా ఉంటోంది. ఆమె చేష్టలను అర్థం చేసుకోలేక నేను సతమత మవుతు న్నాను—" అని ఆగాడు శోభనాద్రి.

నేను మాట్లాడకుండా అతనివంక చూస్తున్నాను.

శోభనాద్రి మళ్ళీ చెప్పడం ప్రారంభించాడు—"ఆమె పిచ్చిదా

ని అనిపించేలా ఒకసారి ప్రవర్తిస్తూ ఉంటుంది. కానీ ఆమెకు చ్చిలేదు. ఆమె ప్రవర్తన వెనుక ఏదో గొప్ప రహస్యం దాగి ండాలి.''

''ఎవరి ప్రవర్తననైనా అంచనా వేయడం మనిషి మన త్త్వాన్ని బట్టి మారుతూ ఉంటుంది. మీకు విచిత్రంగా తోచే మె ప్రవర్తన నాకు సామాన్యంగా తోచవచ్చు. కాబటి ఆమె పవర్తనను కాస్త వివరించ గోర్తాను—'' అన్నాను.

శోభనాద్రి చేతి వాచీవంక చూసుకున్నాడు—''ఇప్పుడు ట్రైము పదకొండు ఇరవై అయింది. బహుశా ఆమె ఇప్పుడు ంజనేయస్వామి కోవెల ఆవరణలో ఉండవచ్చు—'' అని అతను చి నిలబడి—''దయఉంచి మీరిప్పుడు నాతో వచ్చేమాటయితే మె ప్రవర్తన ఎలాఉన్నదీ మీరే స్వయంగా చూడవచ్చు—'' న్నాడు.

విసుగును ముఖంలో కనబడనివ్వకుండా ఉంచడానికిప్రయ త్నిస్తూ—''ఆమె విచిత్ర ప్రవర్తనను గమనించాక నేనేం యాల్సి ఉంటుంది?'' అనడిగాను.

ఇప్పుడు శోభనాద్రి ముఖం దీనంగా మారిపోయింది—''చూ ండి రాజుగారూ! నా భార్య అందమైనది. ఆమె మనస్సు ాపంకంటెకూడా అందమైనదని ఆమెతో నాలుగేళ్ళుగా ాపురం చేస్తున్న నాకు తెలుసు. కానీ ఇటీవల ఆమె ప్రవర్తన న్ను చాలా కలవర పెడుతోంది. ఏదో పోగొట్టుకున్నదానిలా గులుగా ఆలోచిస్తూ ఉంటుంది. ఎక్కడెక్కడికో వెళ్ళి స్తూ ంటుంది. ఏమి అడిగినా జవాబు చెప్పదు. నవ్వి ఊరు ంటుంది. ఆమెను నేను ప్రాణంకంటె ఎక్కువగా ప్రేమిం ను. ఆమెలోని మార్పుకూ ఆమె విచిత్ర ప్రవర్తనకూ కార ం తెలుసుకుని ఆమెను మళ్ళీ పూర్వపు మనిషిని చెయ్యాలి.

నాకు డబ్బుకు లోటులేదు. మీ శ్రమకు విలువ కట్టలేను. కానీ మీరు కోరినంత ప్రతిఫలంగా ఇవ్వగలను."

నేను లేచి నిలబడ్డాను.—"సరేపదండి—"అన్నాను. ఇద్దరం ఇంట్లోంచి బయటకు వచ్చాం. నేను—పనికుర్రవాడు ప్రసాద్‌తో "—బహుశా నేను వచ్చేసరికి కాస్త ఆలస్యం కావచ్చు—" అనిచెప్పి శోభనాద్రిని అనుసరించాను. వీధిచివర ఆగిఉన్నకారులో ఇద్దరం ఎక్కాం. శోభనాద్రి కారు డ్రైవ్ చేస్తున్నాడు. నేను దారిగమనిస్తూ ఏదో ఆలోచిస్తూ అన్యమనస్కంగా ఉన్నాను.

"వచ్చేశాం!" అన్నాడు శోభనాద్రి. ఇద్దరమూ కారుదిగాం

అది ఆంజనేయస్వామి కోవెల. ఆ రోజు మంగళవారం కావడం కారణంగా కోవెలదగ్గర చాలా రద్దీగా ఉంది. శోభనాద్రి నా చేయి పట్టుకుని నడుస్తున్నాడు. నేను జనాన్ని గమనిస్తున్నాను. "అటు చూడండి—" అన్నాడు శోభనాద్రి—చూపుడు వేలితో దూరంగా మంటపంలో కూర్చునిఉన్న ఒక స్త్రీమూర్తిని చూపించి.

నాకళ్లు జిగేల్‌మన్నాయి. ఆమె శోభనాద్రి భార్య అయి ఉంటే అతను చాలా అదృష్టవంతుడనిపించింది. అంతేకాదు శోభనాద్రి మనిషి అంతబాగుండడు. ఆమె దిగులుగా ఉండడానికి కారణం హటాత్తుగా ఈ విషయాన్ని గుర్తించడమేమోనని కూడా నామగ బుద్ధికి తోచింది. ఆమె నీలపురంగు చీర అదేరంగు జాకెట్టు వేసుకుని ఉంది. ఆమె ముందు పువ్వులు కుప్పగా ఉన్నాయి. ఆమె మాల అల్లుతోంది. చాలా పెద్దమాల అది.

శోభనాద్రి నాచేయినొక్కాడు—"మాల కట్టడానికి తను ఇంతదూరం రావాలా చెప్పండి? పోనీ ఆ మాల దేవుడికోసమా అంటే అందుకూకాదు. ఈ క్షణంనుంచీ ఆమె ఏమి చేసేదీ

మీరు గమనించి మీ అభిప్రాయాన్ని ఈ రోజు రాత్రి 7 గంట లకు నాకు ఫోన్‌చేసిచెప్పగోర్తాను—''అంటూ శోభనాద్రి తన జేబులోంచి తన చిరునామా, టెలిఫోన్ నంబరూ ఉన్న ఒక కార్డు తీసి ఇచ్చాడు—''మీరు అన్యథా భావించనంటే మరినేనూ వెళ్ళోస్తాను—''అని నా సమాధానం కోసం ఆగకుండానే వెళ్లి పోయాడు.

నేను అన్యథా భావించలేదు. నాకు శోభనాద్రి చాలా చక్కని పని అప్పజెప్పాడని తోస్తోంది. ఎందుకంటే ఆమెను ఒకరోజలా ఏంకర్మ—కొన్ని సంవత్సరాల తరబడి అయినా అలా చూసూ ఉండి పోగలను...........

3

ఆమె మాల కట్టడం పూర్తయింది. నెమ్మదిగా సర్దుకుని లేచి నిలబడింది. ఆమె సౌందర్యం ముఖంలో మాత్రమేకాదు. చక్కని విగ్రహం ఆమెది.

ఆమె కదిలింది—రాజహంసలా! నేనూ కదిలాను—మంత్ర ముగ్ధుడిలా!

ఆమె కోవెలలోంచి బయటకు వచ్చింది. శోభనాద్రి చెప్పి నది నిజమే! ఆమె కోవెలకు దైవదర్శనార్థం రాలేదు. కేవలం మాలకట్టడానికే వచ్చినట్లుంది. బయటకు వచ్చాక ఆమె మాలను చిన్నచిన్న తుంపులుగా చేసి కనపడ్డ చిన్నపిల్లలకు ఇచ్చి వాళ బుగ్గలు పుణకడం చేస్తూ వచ్చింది. ఆమె అలా ముందుకు కదులుతూనే ఉంది. నేనామెను అనుసరిస్తూనే ఉన్నాను.

ఆమె చేతిలో ఇప్పుడు పెద్ద మాలలేదు. కానీ ఒక మూరెడు పొడవు మాల ఉన్నట్లుంది—దానిని తన అందమైన చేతిసంచీలో సొగసు ఉటి పడేలా జారవిడిచింది.

ఆమె ఇంకా నడుస్తూనే ఉంది. నేనామెను అనుసరిస్తూనే ఉన్నాను.

ఆమె తనదారి ఒక పార్కులోకి మళ్ళించింది. ఆ సమయంలో పార్కు ఇంచుమించు నిర్మానుష్యంగా ఉన్నదనే చెప్పవచ్చు. ఆమె పార్కులో ఒక మూలగా ఉన్న బెంచీమీద కూర్చుంది. చేతి సంచీలోని మాలను ఒకసారి బయటకు తీసి వాసన చూసింది. తర్వాత ఒక్క నిముషం ఏవో ఆలోచిస్తున్న దానిలా ఉండి పోయింది. ఆ తర్వాత హటాత్తుగా ముఖం రెండుచేతుల్లోనూ దాచూకుంది. ఆమె ఏడుస్తోందని నాకు అనుమానం కలిగింది. నా అనుమాన నివృతి కన్నట్లుగా ఆమె ముఖాన్ని మళ్ళీ బయటకు తీసింది. దూరానికి కూడా ఆమె ముఖంమీది కన్నీటి చారికలు స్పష్టంగా కనపడుతున్నాయి. ఈ సారి ఆమె చేతి సంచీ లోంచి మాలకు బదులు రుమాలు తీసి ముఖం శుభ్రంగా తుడుచుకుని కళ్ళు ఒత్తుకుంది.

ఆమె లేచి మళ్ళీ కదిలింది. నేనూ కదిలాను.

ఈ సారి ఆమె సిటీ బస్సు ఎక్కింది. కొంచెం పరుగెత్తుకుంటూ వెళ్ళి నేనూ అదే బస్సుఅందుకున్నాను. నేను టిక్కెట్టుబస్సు టెర్మినస్ దాకా తీసుకున్నాను— ఆమె ఎక్కడ దిగితే అక్కడే దిగే అవకాశం కోసం.

అయితే నా డబ్బులు వృధా పోలేదు. ఆమె కూడా టెర్మినస్ దగ్గర దిగింది. అక్కడ ఒక చరిత్ర ప్రసిద్ధి కెక్కిన కొండ ఉంది. ఆమె ఇప్పుడా కొండవైపే నడుస్తోంది.

ఆ కొండ ఎక్కడానికి మెట్లు ఉన్నాయి. సుమారు నాలుగు వందల మెట్లు ఎక్కితే అతి పురాతనమైన ఒక శివాలయం వస్తుంది. శివాలయం ఇంచుమించు కొండ శిఖరంపైనే ఉన్నదని చెప్పవచ్చు. అక్కడ ఆలయంలో ఏవో కొన్ని శిల్పా

శాసనాలున్నాయి. సరైన ప్రకారం లేక పోవడంవల ఆ ఆలయం కేవలం చరిత్రకారులకు మాత్రమే ఆసక్తిదాయకంగా ఉండి—యాత్రీకులను అట్టే ఆకర్షించలేక పోతోంది.

ఆమె నెమ్మదిగా వెనక్కు చూడకుండా మెట్లు ఎక్కు తోంది. మెట్లదారి మెలికలు తిరిగి ఉండడంవల్ల అప్పుడప్పుడు ఆమె నాకు కనుమరగవడం జరుగుతోంది. బహుశా అయిదవ మెలిక తిరిగాక అనుకుంటాను—ఆమె అదృశ్యమైంది.

నేను మరో పాతిక మెట్లు పైకి వెళ్ళి చూశాను. ఇప్పుడు దారి చాలా దూరంవరకూ అగపడుతోంది. ఆమె ఎక్కడా కను చూపుమేరలో లేదు. నేను మళ్ళీ మెట్లు దిగాను. ఆమె మాయమైన మెలికదారి ఎంతో పొడవులేదు. నేను ఒక పర్యాయం చుట్టూ చూశాను. మెట్లకు కుడిపక్కగా ఉన్న చెట్లమధ్య నుంచి మనుష్యులు నడిచే దారిలాంటిది కనబడింది. ఆమె ఇంక ఎటువెళ్ళడానికీ అవకాశం లేదని నాకుతోచింది. నేనునామార్గం ఆ సన్ననిదారిలోనికి మళ్ళించాను. ఒక పదడుగులు వేశానోలేదో కొంచెందూరంగా ఆమె కనపడింది. దారికి పక్కగా ఒక చెట్టు నానుకుని కూర్చుని ఉన్నదామె. నేను ఆమెను గమనించిన క్షణంలోనే ఆమెలేచి నిలబడింది. హటాత్తుగా ఆ చెట్టును ముద్దు పెట్టుకుంది. ఆమె ప్రవర్తన నిజంగానే విచిత్రమైన దనిపించింది. ఆమె మళ్ళీ కూర్చుని ముఖం చేతుల్లో దాచు కుని వెక్కివెక్కి ఏడవసాగింది. పార్కులో విధంగా ఆమె ఇప్పుడు నెమ్మదిగా ఏడవడం లేదు.

మళ్ళీ ఆమె ముఖం తుడుచుకుని లేచింది. నేను చెట్ల చాటుకు తప్పుకున్నాను. ఆమె మళ్ళీ కొండపైపుకు నడుస్తోంది. ఆమె నన్నుదాటి వెళ్ళాక నేను చప్పుడు కాకుండా ఆమె ఇందాక కూర్చున్న చెట్టుదగ్గరకు వెళ్ళాను. ఆ చెట్టుకు ఒక చిన్న

కొయ్యపలకకొట్టబడిఉంది. దానిమీద ఒక హంస బొమ్మ ఉంర ఇందాక ఆమె ముద్దు పెట్టుకున్న దీ బొమ్మనేనని నాకనిపి చింది. అదే నిజమైతే ఆమె పిచ్చిదికాదు. ఈ హంస బొవ వెనక ఏదో విషాద గాథ ఉండి ఉండాలి. నేను ఎక్కువసే ఆలోచించలేదు. ఆమెను జాప్యం చేయకుండా అనుసరిం వలసి ఉందికదా!

నా అంచనా ప్రకారమే ఆమె మెట్లు దిగుతోంది. తర్వాత బస్సు ఎక్కింది. ఎక్కడ దిగుతుందో మాత్రం నా తెలియదు. ఎదురుచూస్తూ కూర్చున్నాను. ఆమె బీచ్‌దగ్గ దిగింది. అక్కడనుంచి బీచ్‌వారనే నడుచుకుంటూ వెడుతోంర అలా సుమారు ఒక మైలు దూరం ఆమె నడిచింది. అప్పుర ఆగింది. నేనూ ఆమె తప్ప అక్కడ మరో ప్రాణిలేదు. అక్క కొన్ని దుంగలు పడవేసి ఉంటే నేను వాటి వెనుక కూర్చున్నాన ఆమెకు నేను కనిపించను కానీ ఆమెను నేను గమనిస్తూ ఉన్నాను. ఇప్పటికి ఆమె మొదటిసారిగా వెనక్కి తిరగడమనే చేసింది. ఒక పర్యాయం చుట్టూ పరికించి ఆమె కూర్చుంర నేను వాచీకేసి చూసుకుంటూ ఆమెను గమనిస్తున్నాను. అం దునిముషాల అనంతరం ఆమెలేచి నిలబడి మళ్లీ ఒకసారి చుట్టూ పరికించింది. హఠాత్తుగా సముద్రంవైపు పరుగెత్తింర నేను కొద్ది సెకన్లపాటు మాత్రమే జాప్యం చేసి అటువై పరుగెత్తాను. అప్పటికి ఆమె నీటిలో మునకలు వేస్తోంది.

నేనామెను ఒడ్డుకు మోసుకువచ్చి కొద్దిగా ప్రథమ చికి చేశాను. తడిసిన బట్టలలోంచి కనపడే ఆమె ఒంపు సొంపు నన్ను అదోలా చేశాయి. ఒక్క పిసరు ఆవేశంగా ఉన్నాను. ప్రథమ చికిత్స ఫలించి ఆమె కన్నులు విప్పి మొట్టమొద సారిగా నా వైపు చూసింది. ఆ చూపులో ఏ భావమూ లేద

"మీరు చనిపోవాలని ప్రయత్నించారు"—అన్నానేను.

ఆమె పెదవులు కదిలాయి. "మీరు ఆపారుకదూ" అన్నదామె.

ఆమె రూపంకంటెకూడా చక్కని దామె కంఠస్వరం అని ంచింది. కాసేపు ఇద్దరి మధ్యా మౌనం రాజ్య మేలింది.

"నన్నెందుకు మీరు బ్రతికించడానికి ప్రయత్నం చేశారు?" న్నదామె.

"మీ ప్రాణాల్ని తీసుకునే హక్కు మీకులేదు. ఆత్మహత్యా యత్నం చట్టరీత్యానేరం. ఒక సామాన్య పౌరుడిగా నాకళ్ళ ంందు జరగబోతున్న నేరాన్ని ఆపాను." అన్నాన్నేను.

"ప్రాణాలంటే ఎవరికైనా తీపి ఉంటుంది. నన్ను బ్రతి చితే అంతటితో మీ బాధ్యత తీరిపోయింది. కానీ ప్రతి ుం బ్రతకడానికి నాకు శక్తి కావాలి. అది ఎలా లభ్యమవు ంది?" అందామె.

"మీరేదో కష్టాల్లో ఉన్నారనుకుంటాను. నన్ను మీరు ్మ పక్షంలో—ఎటువంటి కష్టాన్నుంచైనా మీకు విముక్తి ించగలనని హామీ ఇస్తున్నాను."

ఆమె కనులు మెరిశాయి—"నా సమస్య మీరనుకున్నంత ులభంగా పరిష్కరింపబడేదికాదు. భారత స్త్రీగా నోరు చి బయటకు చెప్పుకోలేని సమస్య అది."

"ఫరవాలేదు. చెప్పండి—" అన్నాను కుతూహలంగా.

ఆమెకు కాస్త ఓపిక వచ్చినట్లుంది. లేచి కూర్చుంది— ాకు వివాహమైంది. అన్ని విధాలుగా నాకోర్కెలు తీర్చగల , అంతస్తుగల భర్త ఉన్నాడు. నామీద ఆయనకు అమిత న ప్రేమ. కానీ అదేం దురదృష్టమో—ఎంత ప్రయత్నిం ఆయనంటే నేను ఇష్టపడలేక పోతున్నాను. నిజం చెప్పా

అంటే నాకు ఆయనంటే అసహ్యంకూడా. ఎందుకో చెప్పలేను. ఇది నా మనసును దొలిచేస్తూ ఉంటుంది. నాకు ఈడూ జోడూగా కనబడే యువకునితో సినిమాల్లోలా షికార్లు కొడుతూ తిరగాలని ఉంటుంది. నా భర్తను పేరు చూడలేదు. ఆయన నాకు ఈడేకాని జోడుకారన్న అభిప్రాయం నాలో బాగా స్థిర పడి ఉంది—''.

''మీ సమస్య చిత్రమైనదే అయినా దీనికి పరిష్కారం చావులో మాత్రంలేదు. కొంతకాలం గడువిస్తే మీ సమస్యకు పరిష్కారం నేనే చూపగలను—'' అన్నాను నమ్మకంగా.

''అదంత సులభంకాదు. కానీ మీ మాటలు నాకు ధైర్యాన్ని స్తున్నాయి—'' అన్నదామె.

''ప్రస్తుతం ఏంచేద్దామని అనుకుంటున్నారు?'' అనడిగాను

''ఆ విషయంలో ఒక నిర్ణయానికి రానే వచ్చాను. నా ప్రాణాల్ని అంతం చేసుకోబోతోన్నట్లుగా నా భర్తకు ఉత్తరం ఇంట్లో వదిలివచ్చాను. నా ఆత్మకు శాంతి కలగడం కోసం ఏ విధమైన పోలీసు ఎంక్వయిరీలు జరిపించవద్దని అదే ఉత్తరం లో ఆయనను కోరాను. ఆయన లెక్క ప్రకారం నా జీవితం ముగిసింది. సముద్రంలోంచి బయటకు వచ్చిన క్షణంనుండీ మరొక జన్మ ఎత్తాననిపిస్తోంది. మరి ఆయనవద్దకు మాత్రం వెళ్ళను, వెళ్ళలేను. ఇప్పుడు చెప్పండి—నా సమస్యకు పరిష్కారం మీరు చూపగలరా?''

''ఇంతకీ మీ భర్తగారి చిరునామా?''

''మాదీ ఊరుకాదు. నా కోరికమీద ఆయన నన్నీ ఊరు తీసుకుని వచ్చారు. గతవారం రోజులుగా మాత్రమే నేనీ ఊళ్ళో ఉంటున్నాను. ఇంతకు మించి మరేమీ వివరాలు నన్నడగవద్దు. ఇంతకూ నా సమస్య మీవల్ల పరిష్కరింపబడుతుందా'' అన్నది

తేలనే లేదు.

"పదండి. ముందు మా ఇంటికి వెడదాం—" అన్నాను.

నేనులేచి సంకోచించకుండా నాచేయిజాపాను. ఆమె సంకోచిస్తూ నా చేయి పట్టుకుని లేచింది. ఆ స్పర్శకు నా ఒళ్ళు జల్లుమంది.

4

శోభనాద్రికి ఫోన్ చేసి వివరాలు చెప్పాను. అతను చాలా గాబరాలో ఉన్నాడు—భార్య రాసిన ఉత్తరం చదువుకుని. నేను చెప్పింది విన్నాక ఆమె బ్రతికే ఉన్నదని తెలిసి చాలా సంతోషించాడు. నేనతనికి చెప్పిన వివరాల్లో అన్నీ నిజంకాదు. ఆమె అతన్ని అసహ్యించుకుంటోదన్న విషయం అతనికి చెప్పలేదు. ఆమెకు కొంతకాలం పాటు పాత జీవితాన్ని మరచిపోయి కొత్త జీవితం గడపాలని ఉన్నదనీ—ప్రస్తుతం ఆమె నా ఇంట్లో ఉన్నదనీ— అతనికి చెప్పాను. ఆత్మహత్యా ప్రయత్నాల నుంచి ఆమె దృషి మళ్లించడంకోసం ఆమెకు కొంత సైకోట్రీట్మెంట్ లాంటిది ఇప్పించవలసి ఉంటుందనీ ఆపని నావల్ల కాగలదన్న దృఢ నమ్మకంతో నేనున్నాననీ అతనికి చెప్పాను.

శోభనాద్రి జవాబు నేను జన్మలో మరచి పోలేను.

"రాజుగారూ! మీమీదనాకు పూర్తి విశ్వాసముంది. నా భార్య మామూలు మనిషై మళ్లీ మునుపటిలా నాతో గడపదలగడంకంటె నాకింకేమీ అక్కరలేదు. ఒక వేళ ఆమె మళ్ళీ నా దగ్గరకు రాకున్నా నేను బాధపడను. ఆమె కలకాలంజీవించాలి. ఆమె జీవితంలో దిగులన్నది ఉండకూడదు."

శోభనాద్రి నా బ్యాంకు అకౌంటు నంబరు కూడా తీసుకున్నాడు.

ఒక వారం రోజుల్లో నేను శాంతను చాలా వరకూ అరం

చేసుకున్నాను. ఆమె కలిగిన కుటుంబంలోనే పుట్టింది. వివాహం గురించీ తన భర్త గురించీ ఆమె ఎన్నో రకాల రంగుల కలలుకంది. ఆమె తలిదండ్రులు ఆమె ఇష్టాయిష్టాలను విచారించకుండా శోభనాద్రి సంబంధం కుదిర్చారు. ఆ వయసుకు తగ్గ ముగ్ధత్వంతో ఆమె అవుననీ కాదనీ అనలేక పోయింది. మరి వివాహానికిముందు ఆమె ఎవరినైనా ప్రేమించిందేమో నాకు తెలియదు. కానీ శోభనాద్రి అంటే మాత్రం విపరీతమైన ఏవగింపు ఉందని గ్రహించాను.

మానసికంగా ఈ వారం రోజుల్లోనూ ఆమె నాకు చాలా దగ్గరయింది. ప్రసాద్ ఆమెను "అమ్మగారూ" అని పిలవడం కూడా మొదలు పెట్టాడు. వాడికి శాంతబాగా నచ్చింది.

శోభనాద్రి నా అకౌంటులో రెండువేల రూపాయలు జమ కట్టాడు. ఆ డబ్బు నాకు బాగానే ఉపయోగపడింది. శాంత నాచేయి పట్టుకుని షాపింగుకు వెళ్ళడానికి కుతూహలపడేది. తెలిసిన వాళ్లకు నేను ఆమె నాకు దూరపు బంధువు అనీ వరసకు మరదలు అవుతుందనే చెబుతూ ఉండేవాడిని. షాపులో శాంతకు నచ్చే చీరలు కాస్త ఖరీదైనవిగానే ఉండేవి. ఎంత ఖరీదైన చీర కొన్నప్పటికీ—ఆమె కట్టుకున్నాక మనసును డబ్బు ఖర్చయిందన్న బాధ బాధించేదికాదు.

మూడు వారాల్లో ఆమెకు నేను అరడజను చీరలు కొన్నాను. ఆరవచీర కొన్న రోజు అనుభవం ఇప్పటికీ మరచి పోలేదు.

షాపులో ఆమెకు నాలుగు చీరలు నచ్చాయి. నీలం, గులాబీ, పసుపు, ఆకుపచ్చ—వాటి రంగులు. ఇందులో ఏది తీసుకోనని ఆమె నన్ను మురిపెంగా అడిగింది "అన్నీ నచ్చినపుడు పోనీ ఆ నాలుగూ తీసుకోరాదూ?" అన్నాను నేను మనసులో కాస

బాధ పడుతూ. ఆమె అంగీకరించలేదు. "ఇందులో ఒక్కటే తీసుకుంటాను. మీకు నచ్చినది." అందామె. నేను తడబడి ఒక్క నిముషం ఆలోచించి—"గులాబీ!" అన్నాను.

షాపువాడు ముసిముసిగానవ్వి—"అమ్మగారికి నచ్చేరంగు కరక్టుగా చెప్పారు. భార్యకు ఇలా చీర ఎన్నిక చేయగల భర్తలను ఇన్నేళ్ల సర్వీసులోనూ నేను చాలా అరుదుగా చూశాను—" అన్నాడు.

శాంతకొద్దిగా సిగ్గుపడింది. ఆమె బుగ్గలు ఎరు పెక్కాగా నేను ఇప్పుడే కొన్న చీర ఆమె అప్పుడే కట్టేసుకుని, ముఖం మీదికి మేలి ముసుగు వేసుకుందా అనిపించింది.

శాంత చాలా అందంగా ఉంటుంది. పరిపూర్ణ యౌవనంలో ఉంది. నేను బ్రహ్మచారిని వయసులో ఉన్నవాడిని. ఆమె ప్రస్తుతం మరదలు అన్న పేరుతో నా ఇంట్లో ఉంటోంది. ఇవన్నీ మా ఇద్దరి అనుబంధాన్ని బాగా పెంచడమేకాక నా నిగ్రహానికీ, సచ్ఛీలతకూ ఒక విషమ పరీక్షగా కూడ ఉనాయి.

శాంత కోసం నేను ఒక లాకెట్ గొలుసుకొన్నాను. అది స్వంతస్వార్జితగా నా డబ్బుతో నేను శాంతకోసం కొన్నది. శాంత చాలా సంబరపడింది. స్వయంగా నేనే ఆ గొలుసు ఆమె మెడలో అలంకరించాలని కోరింది. అలా చేస్తు ఏదో థ్రిల్లింగ్ అనుభవం ఫీలయ్యాను.

మరో సారి జోళ్ల షాపులో ఒక రకం జోళ్లు బాగా ఆకర్షించాయి. శాంత కాళ్లకు అవి అందాన్నిస్తాయని నాకు తోచింది. శాంత వాటిని ప్రయత్నించి చూసింది. సైజు సరిగానే సరిపోయింది కానీ బొటన వ్రేలు సరిగా ఎక్కడంలేదు "మోడల్ నాకూ నచ్చింది కానీకాలికి సూట్ కావటం లేదు" "సరి—" అందామె విచారంగా. నాకు మనసొప్పలేదు. కింద

కూర్చుని జోడును ఆమె కాలికి ఎక్కించడానికి చాను. మెత్తని ఆమె పాదాలను అలా స్పృశించడం ర్వానుభవం నాకు. ఆమెకు జోళ్ళు ఎక్కాయి.

"అసాధ్యులు మీరు. అనుకున్నది సాధించారు— చిరునవ్వు నవ్వుతూ.

"ఈ జోళ్ళు మీ కాళ్లకు అందాన్నిసా యనే అభి ఎన్నిక చేశాను. కానీ నా అంచనా తప్పు. అందం ! జోళ్లకు వచ్చింది—" అన్నాను. నేను మాటలన్న: గులాబీ చీర మేలి ముసుగులో ఉండడంవల్ల బ. పెక్కినదీ లేనిదీ తెలుసుకోలేక పోయాను.

రోజులు గడుస్తున్న కొద్దీ శాంత నాకు కావ అనీ ఆమె లేకుండా నేను బ్రతక లేనేమోననీ అనిపి ఒక నెలరోజులపాటు మేము చాలా ఉత్సాహంగా షాపులకు వెళ్లాం పార్కుల్లో తిరిగాం. కలిసి చూశాం. ప్రతి అనుభవము కూడా అపూర్వమే.

మాపరిచయానికి నెలరోజుల వయసు వచ్చాక ః నేను స్నానాలగదిలోంచి బయటకు వచ్చేసరికి ప్రసాద్ నిలబడిఉన్నాడు. నన్నుచూస్తూనే వాడు "సార్! అమ్మ డికో వెళ్లిపోయారు. నేను పిలిచినా, పలకరించినా కూడామాట్లాడలేదు. ఆమెముఖంచూస్తుంటే నా! భయంకూడా వేసింది" అన్నాడు.

నేను కంగారు పడి ఆమె ఎటువైపువెళ్లిందో అన్నాను. వాడు వీధిలోనికి వచ్చినాకు దారి చూపించా సేపు అయివుంటుంది ఆమెవెళ్ళి?" అనడిగాను మ! మీరలా స్నానాల గదిలోకి వెళ్ళడ మేమిటి—ఆమె టకు వెళ్లారు"—అన్నాడువాడు.

ఎన్నడు లేనిది ఈరోజు పదిహేనునిముషాలసేపు స్నానాల
దిలో ఉండి పోయినందుకు నన్ను నేనే నిందించుకుని ఒకసారి
ఆమె గదిలోకి వెళ్ళచూశాను. కంగారుగా తలగడాల క్రిందా
క్కడా వెతికాను ఏమీ ఉత్తరాల్లేవు. గదిలోనుంచి తనచేతి సంచీ
ప్పమరేమీ ఆమె బయటకు తీసుకువెళ్లినట్లు లేదు. నేను
పసాద్ తో—"తలుపులు జాగ్రత్త" అనిచెప్పి వీధిలోపడ్డాను.
ఆమె కోసంఎక్కడని వెతకను? ఒకపావుగంట సేపు వీధిలో
డిచాక నాకు ఏదో స్ఫురించింది. అదృష్టంబాగుంటే నాఅంచనా
ప్పకూడదు. అందుకే అక్కడికే వెళ్లాను. ఆమె ఆంజనేయ
స్వామి కోవెల మంటపంలో ఒకప్పుడు నేను చూసినస్థానంలోనే
దే పనిచేస్తు కనపడింది. రోజూచూసే ఆమె ముఖానికీ ఈనాటి
మెముఖానికీ చాలాతేడాఉంది. ఏదో పోగొట్టుకున్నదానిలా దిగు
గా ఉన్నదామె ముఖం. ఆమెకళ్లను చూస్తూంటే గతస్మృతి
గొట్టుకుందా అనిపించింది. నన్ను చూసినాగుర్తుపడుతుందన్న
మ్మకంకలగలేదు నాకు అందుకుకాకపోయినా నేనామెను వెళ్లి
ంకరించదలుచుకోలేదు. ఆమె ఏంచేయబోయేదీ గమనించ
లుచుకున్నాను.

శాంత పెద్దమా అల్లింది. లేచి నిలబడి ముందుకు కది
ది. ఇదివరకటిలాగే కొన్నితుంపులు పిల్లలకు పంచిపెట్టింది.
గిలినమాలను తనచేతిసంచీలో వేసుకుంది. పార్కుకు వెళ్ళింది.
ాలబెంచీలో కూర్చుంది. మాల వాసన చూసింది. ఏడ్చింది.
మాలుతో కళ్లు తుడుచుకుంది. ఆతర్వాత సిటీబస్సు ఎక్కి
ప్రత్రసిద్ధికెక్కిన కొండప్రాంతంలో దిగి శివాలయంవైపు
ట్లుపక్కగా ఉన్నచెట్ల మధ్యదారిలో నడిచి పూర్వపు చెట్టు
నకునేకూర్చుంది. ఈపర్యాయంనేను దూరంగా ఉండలేదు
మెను సమీపించాను. ఆమెనన్ను గమనించలేదు. కొది సేపు

అలా నిలబడి హఠాత్తుగా చెట్టుకు కొట్టబడిఉన్న కొయ్యపలక మీద హంసబొమ్మను ముద్దుపెట్టుకుంది.

"నేను ఆబొమ్మనైనా అయ్యానుకాదు—"అన్నాను గట్టిగా ఆమెఉలిక్కిపడి వెనక్కుతిరిగింది. అప్పుడే నేను ఆమె కళ్ళలోంచి బయటకు వస్తూన్న కన్నీటి ధారలను కూడా గమనించాను. ఆమె ముఖంచేతులలో కప్పుకుని వెక్కివెక్కి ఏడవసాగింది.

నాకడుపులో దేలినట్లయింది. ఒకరకమైన ఆవేశంనన్నావహించింది. నేను ఆమె చుబుకాన్ని పైకిఎత్తి శాంతా! అన్నాను.

"మీరు......మీరు......నావెంటపడి ఎందు కొచ్చారు? అందామె.

నేను అనునయంగా ఆమెవంకచూసి—"మీసమస్య పరిష్కరించవలసిన బాధ్యత నాకుంది. కానీ మీసమస్యఏమిటో నాకుతెలియకుండా ఉంది. మీరు కోవెలకు వెళ్ళేదెందుకు? మాలను కట్టేదెందుకు? ఆతర్వాత కావించే విచిత్రచర్యల వెనుకఉన్న కథ ఏమిటి—వగైరా ప్రశ్నలకు సమాధానంతెలుసుకోకుండా మీసమస్యనెలా పరిష్కరించేదీ—" అన్నాను.

ఆమె అప్పటికి కాస్త తమాయించుకుంది. నావంక దీనంగా చూసి "నాచర్యల వెనుక రహస్యమేమీలేదు. అవి నాజీవితంలోని దౌర్భాగ్యత్వానికి సూచనలు. ఆంజనేయస్వామి నాఆరాధ్యదైవం ఆయనకుఅందంలేదు. పైగా బ్రహ్మచారి. పూవులు నాకు మనోల్లాసాన్నికలిగిస్తాయి. కానీనేను కట్టేమాలచిన్నపిల్లలపాలవుతుంది వయసులోని అందమైన ఆడపిల్ల ఇచ్చేమాలను ఎలా ఉపయోగించాలో చిన్నపిల్లలకు తెలియదుకదా!అటువంటి వారికేనామాల లభ్యమౌతోంది. పార్కులో నాకు లభించేదికేవలం ఒంటరితనమే ఆగుర్తింపే నాకు దుఃఖాన్ని కలిగిస్తుంది కానీ నాకన్నీటినితుడిచేదెవరు నారుమాలుతప్ప నన్నానందపరచగల ఊహాసుందరునికోసం

నేను పంపే సందేశాన్ని ఈ హంసద్వారా అందుకోగలిగినదెవరు? నాకుతెలుసు నాముద్దులు ఈహంసకేపరిమితమని—"అనిఆగింది.

నేనాలోచనలో పడ్డాను. ఈమెజీవితంపై అంతులేని అసంతృప్తితో బాధపడుతోంది. శోభనాద్రితో సంసారజీవితమే అందుకుకారణమని స్పష్టమవుతోంది. సమాజంవిధించిన కట్టుబాట్లపట్ల ఆమెకు భయమూ, గౌరవము కూడా ఉన్నాయి. శోభనాద్రికి బదులుగా భర్తస్థానంలో మరొక అందాల యువకుడు ఉండాలని ఆమెకుబాగా కోరికగా ఉంది. తనకోరిక నెరవేరుతుందన్ననమ్మకమూ, నెరవేర్చుకోగలగడానికికావలసిన ధైర్యం కూడా ఆమెకులేవు. ఫలితంగా కొన్నిసంవత్సరాల అసంతృపి ఆమెలోపేరుకుని ఇప్పటి ఈ విచిత్రప్రవర్తనకు దారితీసి ఉండవచ్చునని నాకుతోచింది. విపరీతమైన అసంతృపి తో బాధపడే వ్యక్తుల ప్రవర్తనలో కొంచెంపిచ్చిలాంటిది కనపడడం నాఅనుభవానికి సంబంధించినంతవరకు అసహజంకాదు.

నేనిప్పుడు శాంత పక్కనకూర్చున్నాను. "మీరు నాజీవితంలో ప్రవేశించి ఇంకానెలరోజులు గడిచాయోమో కానీ మనపరిచయం ఎన్నోజన్మలదనిపించేటంతగా దగ్గరయ్యారు మీరునాకు......"

నేనింకా ఏదోఅనబోతూండగా ఆమె అందుకుంది—"అది నిజంకాదు. మనపరిచయం ఇంకా ఒకరినొకరు మన్నించుకునేటంత దూరంలోనే ఉంది—"అని పైటచెంగుతో కనులు ఒత్తుకుంది.

ఆమాటలునాకు ఏదోధైర్యాన్ని ప్రసాదించగా ఆమెను మొట్టమొదటి సారిగా దగ్గరగాతీసుకుని కనులలోకి చూస్తూ "శాంతా అన్నాను. ఆమె అప్రయత్నంగా తనలేత పెదవులతో నాబుగ్గను స్పృశించింది.

"ఈ రోజువనం మన దూత దగ్గరకు షికారువెడదాం—"

అందిశాంత'' దూత ఎవరు? ''అన్నాను ఆశ్చర్య పడుతూ.

''ఏదీమీకు ఒపట్టాన అర్థంకాదు బాబూ''—అంది శాంత చిరుకోపంతో

''నిజంగానేనాకు నీమాటలు అర్థంకావు అన్నాను.''

శాంత స్వరంతగ్గించి నెమ్మదిగా—''మనంప్రేమికులంకాదు, కాబోయే భార్యాభర్తలం అందుకే మీకు నేనునువ్వు నాకు మీరు అదిమన సంప్రదాయం''

కట్టుకున్న భర్తను వదిలి పెట్టి మరొక యువకుడిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్న ఆమె సంప్రదాయాలగురించి మాట్లాడుతూంటే నాకు తమాషాగా అనిపించినా పైకి ఏమీ అనలేదు. ఎందుకంటే నామటుక్కునాకు ఆమెను వివాహంచేసుకోవాలనే ఉంది. అదినాలోని ఉదారస్వభావమో లేక ఆమె అందంనాకు కలిగించిన మైకమో చెప్పలేను.

ఇంతకీ దూతఅంటే శివాలయమున్న కొండదగ్గర మెట్ల మధ్యనుంచి పక్కదారిలోఉన్న చెట్టుమీద కొయ్యపలకపై హంస బొమ్మఅనినాకు మరో అయిదు నిముషాల తర్వాత ఆమెవివరించి చెప్పేవరకూ తెలియలేదు.

కొండదగ్గరకు బస్సులోకాక టాక్సీలో వెళ్ళాం.

ఇద్దరం జంటగాచేతులు పట్టుకుని కొండ ఎక్కుతున్నాం ఒక పాతిక మెట్లు ఎక్కాక ఆమె విసుగ్గాముఖంపెట్టి—''ఆడవాళ్ళను గజగమనలనీ, హంసగమనలనీ కవిత్వాలలో రాస్తారుకానీ మీరు నడకలలో ఆడవాళ్ళకంటె అన్యాయంబాబు''—అంది.

నాకు పౌరుషంవచ్చింది—''సరే! ఎవరు వేగంగా నడుస్తారో చూడండి అన్నాను.

ఆమె—''పందెమెందుకు? నేను ముందుగా నడిచి పదిమెట్లు వెడతాను. అప్పుడు మీరునన్ను అందుకోగలరేమో చూస్తాను

అంది.

నాకిది థ్రిలింగ్‌గా అనిపించింది. శాంతవంటి ఆడదాన్ని పరుగెత్తుకువెళ్లి పట్టుకోవడమనే ఊహేనాకు గిలిగింతలు పెట్టింది సరేవెళ్లు! "అన్నాను"

నేను ఆగాను. ఆమె ముందుకు వెళ్ళింది. నేను ఆమెపది అని అన్నప్పటికీ పట్టుదలకు మరో అయిదారు మెట్లు ఎక్కేవరకూ ఆగాను.

శాంత పరుగెత్తడంమొదలెట్టింది.

నేనుకదిలాను ముందురెండడుగులు నెమ్మదిగా వేసి క్రమంగా వేగాన్ని పెంచుతూ పోవాలన్నది నాభిలాష. అలాగేకదిలాను.పదిహేనుమెట్లుకూడా పైకి ఎక్కిఉండను. అప్పటికే నాకదోలా అనిపించింది. మరో అయిదారుమెట్లుదాటే సరికి నేనెక్కడికో తేలిపోతు న్నట్లూ, ఏదోఅయిపోతున్నట్లు అనుభూతి చెందాను అటుపైన ఇంకేంజరుగుతున్నదీ నాకు తెలియదు. మెట్లపక్క గోడను ఊతగా తీసుకొని చతికిలపడిపోయాను.

ఎవరో నాతలపై నిమురుతున్నట్లనిపించి కళ్ళుతెరిచాను. నాతల శాంత ఒడిలో ఉంది. నేను కళ్లు విప్పడంచూసి—ఆమె "ఏమయింది?" అనడిగింది కళ్ళల్లో ఆత్రుతను వ్యక్తంచేస్తూ

"ఏమీలేదు. కొద్దిగాకళ్ళు తిరిగాయంతే!" అన్నాను.

"ఇంతవరకు బాగానే ఉన్నారు. హటాత్తుగా ఇలాఎందుకు జరిగింది?"

ఒక్కక్షణం తటపటాయించాను నేను—"బహుశా వేగంగా మెట్లుఎక్కడంవల్ల ననుకుంటాను—" అన్నాను.

"చాలా ఆశ్చర్యంగా ఉంది. మెట్లెక్కితేనే స్పృహతప్పిపోతుందా మీకు?" అన్నదామె ఆశ్చర్యంగా.

"స్పృహ తప్పడంకాదు. కళ్ళువిపరీతంగాతిరిగుతాయి. కానీ తేరుకునేందుకు ఎంతోసేపు పట్టదు" అన్నాను.

7

మొదటి ఆట సినిమా చూసి ఇద్దరం ఇంటికి వచ్చాం. గాసింది తెలుగు సినిమా కావడంవల్ల కాస్త శృంగారం పాలు క్కువగానే ఉంది.ఇంటికివచ్చి భోజనాలు చేయడం అయ్యాక ంత నాతో నెమ్మదిగా అంది "ఈ రోజెందుకో నాకు భయంగా ంది. మీరు నాకు సాయంగా నాగదిలోనే పడుకోరాదూ?"

నేను తల అడ్డంగా ఊపాను—"వివాహంకాని యువతీ ువకులు ఒకే గదిలో పడుకోవడం మన సంప్రదాయం దు."

ఆమె ముఖం అదోలా అయి పోయింది. నా వైపు అదోలా ాస్తూ—"నాకూ సంప్రదాయాల పట్టింపు ఉంది. నన్ను రు అపార్థం చేసుకున్నారనుకుంటాను. ఈ రోజెందుకో ంగా నాకు భయంగా ఉంది—" అంది.

"ఎటువంటి భయం?" అన్నాన్నేను.

"ఎవరైనా నన్ను హత్య చేస్తారేమోనని!"

ఆశ్చర్యంగా ఆమె కళ్లలోకి చూస్తూ—"నిన్ను ఎవరు దుకు హత్య చేస్తారనుకుంటున్నావో చెప్పగలవా?"

"చెప్పలేను. నిజం చెప్పాలంటే నా మనసు ఎప్పుడు ఏ ంలో ఎలా పరుగెడుతుందో తెలుసుకోలేకుండా ఉన్నాను. వ గాలి పటంలా ఉన్ననా జీవితానికి ఒక సరియైన ఆధారం ంచేలోగా నా జీవితం నేనే అంతం చేసుకుంటానేమోనన్న ంకూడా ఉంది నాకు."

నేను ప్రేమగా శాంత కనులలోకి చూశాను—"నువ్వు చెప్పి నిజమే. నీ విషయంలో ఇంక జాప్యం చేయ కూడదు. వ్వ వివాహితవు. నిన్ను నేను వివాహం చేసుకోడానికి చట్టరీత్యా అడ్డంకి ఉంది. మన మిద్దరం కలిసి నీ భర్త దగ్గరకో

వెళ్ళి అతన్ని విడాకులకు ఒప్పించవచేసి అటుపైన మనం అను కున్న ప్రకారం చెయ్యవచ్చు''.

ఆమె తడ బడింది—''అవును కదూ! నేను ఇప్పటికే వివా హితను మన ఇద రికీ వివాహం జరగాలం టే నేను విడాకులు తీసుకోవాలి.'' ఒక్క క్షణం ఆగి ఆమె ''నేను నా మొదటి భర్త నుంచి విడాకులు తీసుకోవాలి. విడాకులు తీసుకోవాలి...... భారతనారి—మొదటి భర్త—విడాకులు—సంప్రదాయం—చాలా బాగుందికదూ!''

ఆమె నవ్వుతోంది కానీ ఆ నవ్వు వెనుక ఆనందం లేదు. దేని గురించో మథన పడుతున్న సమయంలో ఏడవలేక నవ్విన విధంగా ఉందానవ్వు.

నేను—''భయంగా ఉంటే నీగదిలో సాయంగా ప్రసాద్ పడుకుంటాడు—'' అన్నాను.

''వద్దు—ఎవ్వరూ వద్దు. నా కిప్పుడే భయమూ లేదు—' అందామె.

ఆమె వెళ్ళి నిద్రపోయాక నేను ప్రసాద్‌ని పిలిచి ఆమె గది తలుపుల దగ్గర మంచంవేసుకుని పడుకోమనీ గదిలో ఏమాత్రం అలికిడి వినిపించినా వచ్చి నన్ను లేపమనీ చెప్పాను.

రాత్రి రెండున్నర గంటల ప్రాంతంలో ప్రసాద్ వచ్చి నన్ను లేపాడు. ''శాంతమ్మగారి గదిలో ఏదో చప్పుడవుతోంది—'' అన్నాడు వాడు కంగారుగా.

వాడి మాటలకు నాలోని మత్తు వదిలి పోయింది. నేను లేచి వరండాలో లైటువేశాను. ఇప్పుడు గదికిటికీలోంచి శాంత కనబడుతోంది. ఆమె మంచంమీద కూర్చుని ఉంది. నన్ను చూసి లేచి నిలబడి—''మీకు నిద్రపట్టడంలేదా?'' అనడిగింది.

''ఒకసారి తలుపు తియ్యి—'' అన్నాను.

శాంత తలుపు తీసింది—"ప్రసాద్ నీగదిలో ఏదో చప్పుడవు తోందని విని కంగారుపడ్డాడు. నిద్రపట్టక చీకట్లో పచార్లు చేస్తున్నావా?" అనడిగాను.

"అంతేననుకోండి!" అందామె.

కానీ నాకు గదిలో ఒకటి రెండు మార్పులు కనబడ్డాయి. ది మధ్యలో టేబుల్ లాగబడిఉంది. దాని మీద కుర్చీ లో ఒక పెట్టి ఉంది. నేను వాటిని చూపిస్తూ—"బహుశా నిద్రపట్టక ఈ పని చేశావనుకుంటాను—" అన్నాను.

"ఊఁ" అందామె సంకోచించకుండా.

"శాంతా!" అన్నాను కాస్త తీవ్రంగా—"నీ మనసును నువ్వు స్త అదుపులో పెట్టుకునేందుకు ప్రయత్నించు. ఇలాంటి చ్చి పిచ్చి ప్రయత్నాలు చేయకు" అన్నాను. ఆమె ముఖం తుల్లో దాచుకుని అంది—"రాజా! నన్ను క్షమించండి. నాకు బతకాలనిలేదు."

"బ్రతుకంటే నీకు ఆశ కలిగిస్తాను. బ్రతుకులోని తీపి కు రుచి చూపిస్తాను. ఇప్పుడు టైము మూడు గంటలు వస్తోంది. కొద్ది గంటలలో తెల్లవారనుంది. మనం అప్పుడు యల్దేరి నీ భర్త ఊరు వెడదాం. శోభనాద్రిని ఒప్పించగలనన్న ర్యం నాకుంది—" అన్నాను కాస్త ఆవేశంగానే.

ఆమె ఆశ్చర్యంగా నా ముఖంలోకి చూసి—" నా భర్త మీకు లా తెలుసు?" అంది.

నేనాలికకరుచుకున్నాను. ఆ వేశంలో నోరు జారాను. క్క క్షణం ఆలోచించాక అనుకోకుండా ఈ సమస్యకు ఒక క్కని పరిష్కారం లభించవచ్చునన్న భావం కలిగింది. ఇంక బసుగులో గుద్దులాట ఎందుకని ఆమెకు వివరంగా మొద ్నంచీ జరిగినదంతా చెప్పాను. అన్నీ విన్నమీదట ఆమె షాక్

తిన్నట్లు కనిపించింది—" అయితే నా గురించిన ఈ ఏర్పాటు నా భర్త వల్లనే జరిగిందన్నమాట. అయితే మన వివాహానికి ఆయన తప్పక అంగీకరిస్తారు. తన భార్యను కేవలం ప్రేమ కారణంగా ఒక వయసులో ఉన్న బ్రహ్మచారి యువకునితో ఏకాంతవాసం చేసే పరిస్థితులు కల్పించిన ఆయన నా కోరిక ఎటువంటిదైనా సరే తప్పక తీరుస్తారు. మీరన్న విధంగానే ఈ రోజు వెళ్ళి ఆయనను కలుద్దాం!"

నన్ను ఇదే సందేహం చాలా తరచుగా పీడిస్తూ వస్తోంది. శోభనాద్రి తన భార్యను నా దగ్గర ఇంత నిస్సంకోచంగా ఎలా వదలగలిగాడు అని. అయినా మేమిద్దరం ఇన్నాళ్ళ ఏకాంత వాసంలో తప్పుచేయకుండా మసిలామంటే—అతను మనుష్యుల్ని అంచనా వేయడంలో చాలా గట్టివాడనే అనుకోవాలి. అతను అంత గట్టివాడైతే తన భార్య ప్రవర్తన వెనుకనున్న రహస్యాన్నెందుకు అంచనా వేయలేక పోయాడు?

జవాబు నాకు వెంటనేతోచలేదు. కానీ ఎంతటి సమర్థుడూ కూడా తను ప్రేమించిన వారి విషయంలో తప్పుటంచనాలు వేయుటం సాధారణంగా జరుగుతూంటుంది.

నేను శాంతవైపు ప్రేమగా చూసి—"నీ సమస్యకు పరిష్కారం లభించడానికి ఇంక ఇరవైనాలుగు గంటల వ్యవధికూడా లేదనుకుంటాను—"అన్నాను.

టైము మూడున్నర అయినట్లుంది. గోడ గడియారం టంగున అరగంట కొట్టింది.

8

ఆ ఊళ్ళో మేము ట్రైన్ దిగేసరికి రాత్రి పదిన్నర గంటలయ్యింది. శాంత నాతో నెమ్మదిగా—"బండి కాస్త లేటవుతుందేమోననుకున్నాను. కానీ రైట్ టైముకేవచ్చేసింది. మనం

నా భర్త యింటికి పన్నెండు గంటల ప్రాంతంలో వెడదాము. అంతా తెలిసినవాళ్ళు—ఆ వీధిలో ఉన్నారు. నేను ఎవరికంటా పడదల్చుకోలేదు. మళ్ళీ తెల్లవారేసరికి మనం రైల్వే స్టేషనులో ఉండాలి—" అంది.

మేము ఒక సినిమా థియేటర్లో దూరి సుమారు ౬ గంటకుపైగా కాలక్షేపంచేసి బైటపడి శోభనాద్రి ఇంటివైపుగా శాంతకోరికపై కేవలం కాలినడకనే బైలుదేరాం. శోభనాద్రిది మూడంతస్తులమేడ. అంత మేడా కూడా ఆ క్షణంలో నిర్మానుష్యంగా ఉన్నదనడానికి సూచనగా తాళంవేసిఉంది. శాంత తన చేతిసంచీలోంచి తాళం చెవి బయటకు తీసింది. నేను విశాలమైన ఆ ఇంటి ముందు ఆవరణనూ నిశ్శబ్దమైన ఆ వాతావరణాన్నీ ఆశ్చర్యంగా గమనిస్తున్నాను. తలుపుతీస్తూ "ఈ రోజు బుధవారంకదూ! ఆయన క్లబ్బుకువెళ్లి రాత్రి ఒంటిగంటకు వస్తారు—" అంది.

శాంత లైటు వేసింది. చక్కని విశాలమైన నడవ అది. ధనవంతుల ఇల్లని చెప్పకనే స్పష్టమవుతోంది. ఇద్దరం వెళ్లి చెరో కుర్చీలోనూ చతికిల బడ్డాం. నేను టైము చూసుకుని— "శోభనాద్రి రావడానికి ఇంకా నలభై నిముషాలున్నట్లుంది—" అన్నాను.

"ఊఁ" అందామె సాలోచనగా.

నేను కాస్త అనుమానంగా "ఇంత పెద్ద ఇంటిలో నువ్వూ, నీ భర్తా ఇద్దరే ఉంటున్నారా?" అని అడిగాను.

శాంత నవ్వింది—"ఇక్కడి రాత్రి వాతావరణానికీ పగటి వాతావరణానికీ చాలా తేడా ఉంటుంది. ఈ ఇంటికి ఆధునికమైన అన్ని రక్షణలూ ఉన్నాయి. అయినా ఒక కాపలావాడు కూడా ఉన్నాడు వాడు సాధారణంగా కనపడడు. కానీ ఎవరైనా

కొత్తవారూ ఇంటిముందు ఒక క్షణానికి మించి నిలబడితే వాడు హటాత్తుగా ప్రత్యక్షమవుతాడు. ఉదయం ఏడుగంటలు అయ్యే సరికి ఈ ఇల్లు పనివాళ్లతో కోలాహలంగా ఉంటుంది. రాత్రి ఎనిమిది గంటలుదాటేసరికి ఈ ఇంటి యజమానీ, యజమానురాలూ మాత్రమే మిగులుతారు.''

ఆమె చెప్పిన మాటలు ఆ ఇంటిని చూస్తూంటే నాకు శాంత—తెలివి తక్కువతనంలో గొప్ప అదృష్టాన్ని చేజేతులా వదులు కోనున్నదని అనిపించింది. శాంత హోదాను తలుచుకుంటే నాకు కాస్త భయంకూడా వేసింది. కడుపులో చల్ల కదలకుండా హాయిగా రోజులు గడపడానికి సరిపడ్డ ఆస్తికి వారసుడినేఅయినప్పటికీ శాంతకు ఇంతటి హోదాను ప్రసాదించడం నావల్ల సాధ్యపడదు.

నిముషాలు గడుస్తున్నాయి. నాకు ఆదుర్దాగా ఉంది. కంగారుగా ఉంది. నా మనసు ఏదో కీడును శంకిస్తోంది.

తన భార్య ప్రవర్తనలోని పిచ్చితనానికి అర్థం విచారించి ఆమెను మళ్ళీ మమూలు మనిషిగా చేయవలసిందిగా కోరినభర్త దగ్గరకు వెళ్ళి—''నీ భార్యకు విడాకులిచ్చేయ్ ఆమెను నేను పెళ్ళి చేసుకుంటాను—'' అని చెప్పాలి. చెప్పడం నావల్ల అవుతుందా? చెప్పేక శోభనాద్రి రియాక్షన్స్ ఎలాగుంటాయి? ఒకవేళ అతను అందుకు అంగీకరిస్తే భార్య భర్తలుగా సాటి బంధువులతోనూ, సమాజంలోనూ మా స్థానం ఎలా ఉంటుంది? ఎన్నోరకాల ఆలోచనలు మనసును కమ్మేస్తున్నా. వాటి బారినుంచి తాత్కాలికంగా తప్పించుకోడానికి నేను శాంత ముఖంలోకి చూశాను. ఆమె ముఖం కూడా ఆందోళనను వ్యక్తం చేస్తోంది. కొద్ది క్షణాల క్రితం ఆమెలో కనపడ్డ ఉత్సాహం ఇప్పుడు కనపడడం లేదు.

సెకండ్ల ముల్లు పరుగెడుతోంది. నిముషాల ముల్లు నడుస్తోంది. టైము పన్నెండూ నలభై అయింది శాంత చెప్పిన ప్రకారం శోభనాద్రి రావడానికి ఇంకా ఇరవై నిముషాల వ్యవధి ఉంది.

ఇరవై నిముషాలు! ముగ్గురు వ్యక్తుల జీవితాలతో ముడి పడిఉన్న ఒకే ఒక విషమసమస్యకు పరిష్కారం ఆసన్నం కావడానికి ఉన్న వ్యవధి— ఇరవై నిముషాలు!!

నేను శాంతను ఒకసారి పరీక్షగా చూశాను. ఆమె లేతనీలి రంగు చీరలో ఉంది. హఠాత్తుగా నాకు గుర్తు వచ్చింది. శాంత నాకు పరిచయమైన మొదటి రోజున ఏ బట్టలు వేసుకుందో—ఏ అలంకరణలో ఉందో—ఈ రోజూ అదే విధంగా ఉంది.

"రాజూ!" అంది శాంత—"నాకేమిటో భయంగా, కలవరంగా—ఉంది. ఏం చేయాలో తోచడంలేదు. ఏ నిర్ణయం తీసుకోవాలో తేల్చుకోలేకపోతున్నాను. అన్నీ తప్పుగానే కనబడుతున్నాయి. నా వంటిదానికి ఆత్మహత్య తప్పితే గత్యంతరం లేదనిపిస్తోంది." అంటూ శాంతలేచి అటూఇటూ అసహనంగా పచార్లు చేయసాగింది.

అప్పుడు టైము సరిగ్గా చెప్పాలంటే పన్నెండూ ఏభై రెండు అయింది.

ఇప్పుడు నేను ప్రతీక్షణాన్నీ అనుభవిస్తున్నాను. అసహనంగా అన్నివైపులా చూస్తున్నాను.

"బాతురూంకి వెళ్ళివస్తాను"—అంటూ శాంత నడవలోని మెట్లవైపు కదిలింది. నేనూ ఒక్క క్షణం తటపటాయించి మెట్లవైపుకు కదిలాను—శాంత మెట్లు ఎక్కుతోంది. నేను కదిలిన చప్పుడు విన్నాక ఆమె నడకలో వేగం హెచ్చింది.

"శాంతా! ఒక్క నిముషం ఆగు!" అన్నాను.

"ఇక నన్ను మీరు ఆపలేరు రాజూ!" అంటూ శాంత పరుగెడుతూ మెట్లెక్కసాగింది. నాలో ఆ దుర్గా ఎక్కువైంది. నేను కంగారుగా ఆమెను అందుకోవడానికికని వేగంగా పరుగెట్టాను. సరిగ్గా పది మెట్లయినా ఎక్కానో లేదో కళ్ళు తిరగడం మొదలైంది. నాకు హటాత్తుగా నాలోని లోపం గుర్తొచ్చింది. వెంటనే వేగాన్ని తగ్గించాను. కానీ కొద్ది క్షణాల పాటు ఒక ఊతాన్నానుకుని నిలబడి విశ్రాంతి తీసుకుంటేగానీ మళ్లీ మామూలు మనిషిని కాలేక పోయాను. ఆ తర్వాత నెమ్మదిగా మెట్లు ఎక్కడానికి ప్రయత్నిస్తున్నాను. ఇంకా రెండవ అంతస్తునైనా చేరుకోకుండా నాకు "కెవ్వు"మని అరచిన పెద్ద కేక వినబడింది.

నా హృదయ చలనం స్తంభించింది. ఇన్నాళ్లుగా నేను దేనికి భయపడుతూ వస్తున్నానో—ఏది ఆపాలని ప్రయత్నిస్తున్నానో—అదే జరిగి ఉంటుందని నా బుద్ధికితోచింది. ఆ కేక వీధివైపు నుంచి వచ్చింది. మెట్లుదిగి వీధివైపు పరుగెత్తాను.

బహుశా కాపలావాడనుకుంటాను పరుగెడుతున్నాడు. నేను పరుగు ఆపి, వాడు వెడుతున్న వైపే నడిచాను. ఏ దృశ్యం నా కళ్లబడనున్నదో అని నాకు భయంగాఉంది. మరోక్షణంలో కాపలావాడికేక వినబడింది—"అయ్యో! శాంతమ్మగారిక్కడ పడి ఉన్నారు!"

నేనింకా అడుగులు వేస్తూండగానే వాడు నాకు తిరిగివస్తూ ఎదురయ్యాడు. నన్నుచూసివాడు—"ఇందాక మీరూ శాంతమ్మగారితోనే వచ్చినట్లున్నారు కదూ? ఆమెగారు ఇక్కడ రాళ్లలో పడిఉన్నారు. కొంచెం డాక్టర్ని ఫోన్‌చేసి పిలవగలరా?" అన్నాడు నా మీద ఏ విధమైన అనుమానమూ వ్యక్తపరచకుండా. నేను

నెమ్మదిగా నిర్జీవంగా అన్నాను—"ఒక్కసారి ఆమెను చూసిరానీ
శాంత—ఆవరణ అందంకోసం అమర్చబడ్డ కృత్రిమమై
కొండరాళ్ళ మీద బోర్లాపడిఉంది. తల ప్రాంతంలో రక్తం బా
చిమ్మింది. నేను కళ్ళు తుడుచుకుని ఆమె కట్టుకున్న అం
మైన ఆ చీరవంక బాధగా చూశాను. అదే చీరకట్టుకుని-
ఆమె ఒక పర్యాయం ఆత్మహత్యా ప్రయత్నం చేసినప్పుడు నే
వారించగలిగాను. కానీ ఆమె జీవితం ఆ చీర కట్టుకు
ఉన్నప్పుడే నా సమక్షంలోనే ఆమె కోరిన విధంగాముగిసింది
నేను నాకున్న ఒకే ఒకలోపం కారణంగా నిస్సహాయుడ
ఆమెను ఆత్మహత్య చేసుకోనిచ్చాను.

జీవకళతో చూసిన ఆమె అందమైన ముఖంలో ప్రేతక
చూడలేననిపించి వెనక్కుతిరిగాను. నాకు శోభనాద్రి ఎ
రవుతున్నాడు. అతను నా వైపు ఆశ్చర్యంగా చూశాడు. కాప
వాడు "అయ్యగారూ! అటుచూడండి—" అని అరిచాడు
శోభనాద్రి వెళ్ళాడు. అటువైపు చూడలేక నేను ఇటుతిరిగాను
ఇంకా నేను తిరుగు తూండగానే "శాంతా!" అన్న హృదయ
విదారకమైన కేక నాకు వినిపించింది.

౭

అతి విచిత్రంగా నా జీవితంలో అడుగు పెట్టిన శాం
మొత్తానికి విచిత్ర పరిస్థితులలో ఈ లోకం వదిలి వెళ్ళి
యింది. నావరకు నాకు ఆమె మరణానికి కారణం తన
భారతదేశంలో పుట్టడమేననిపించింది. భర్త బ్రతికి ఉండగ
తనకుతానుగా విడాకులు తీసుకుని మరో వివాహం చేసుకునే
దుకు భారత స్త్రీగా ఆమె సిద్ధపడలేక పోయింది. మొత్తాని
ఏమైతేనేం ఆమె శోభనాద్రిభార్యగానే మరణించింది. ఆమెన
ఆత్మహత్యనుండి తప్పించాలనే నేను ఆమె జీవితంలోకి ప్ర

శించాను. ఆ రోజు ఆ క్షణంలో ఆ విధంగా ఆమె ఆత్మహత్య కు ప్రయత్నిస్తుందన్న విషయం నా ఊహకు ఏ మాత్రంఅంది ఉన్నప్పటికీ నేనామెను రక్షించుకోగలిగి ఉండేవాడిని. చిట్ట చివ రకు ఆమెది హత్యకాదనీ ఆత్మహత్య అనీ పోలీసులు నిర్ణయిం చడానికి నా వాఙ్మూలమే ఆధారం కావలసిన పరిస్థితిలో ఆమె మరణం సంభవించింది.

ఎంతటి కష్టమైనా కాల ప్రవాహంలో కొట్టుకుపోతుంది. శాంత మరణం సంభవించి అప్పుడే రెండునెలలు కావస్తోంది. నేనామెను క్రమంగా మరచి పోగలుగుతున్నాను. శాంత మరణిం చినందుకు నిరుత్సాహపడ్డ ప్రసాద్‌కూడా ఇప్పుడామె ప్రసక్తి ఎత్తేనావద్ద తీసుకుర్రావడంలేదు.

అర్జంటుపనిమీద రైలు ప్రయాణం చేస్తున్నాను. ప్రయా ణంలో కొంచెం బోరుగానే ఉంది. రకరకాల వ్యక్తులూ రకరకాల సొదలు. నేను ప్రయత్నించినా నిద్రనాదరికి రావడంలేదు. ఏ దైనా పత్రిక చదవాలన్నా దృష్టి కేంద్రీకరించలేక పోతున్నాను. ఆ సమయంలో హటాత్తుగా నా కెంతో పరిచయమైనదని ంచే ఒక కంటం వినిపించింది. ఉలిక్కిపడ్డాను. సాధారణంగా ఒక పర్యాయం విన్న కంటస్వరాన్ని నేను మరచిపోలేను. కానీ ఈ కంటం ఫలానావారిదని వెంటనే పోల్చుకోలేక పోతున్నాను. ందుకే ఆ వ్యక్తిని చూడాలనిపించింది. నెమ్మదిగా బెర్తుదిగి కిందకు వెళ్ళాను. అప్పుడు నాకు నేను ఆ కంటస్వరాన్ని ెంటనే పోల్చుకోలేక పోవడానికి కారణం గ్రహించాను. నేనే ాదు. ఎవరైనా ఊహించలేరనుకుంటాను. నాకళ్ళముందు ురణించిన వ్యక్తి మాట మళ్ళీ వినగలనని అనుకోగలనా?

సందేహంలేదు. ఆమె తప్పక శాంతే అయిఉండాలి. నాకళ్లు న్ను మోసం చేయగలవేమోకానీ నా చెవులు నన్నెప్పుడూ

మోసం చేయవన్నది నా నమ్మకం. అయితే ఇదేలా సాధ్యం?

నేనామెను కాస్త పరీక్షించి చూడడం ఆరంభించేసరికి అంత వరకూ పక్కనున్న స్త్రీతో చకచకా కబుర్లు చెబుతున్న ఆమె కాస్త తడబడ్డట్లు కనబడింది.

"నమస్తే" అన్నాను.

ఆమెకూడా ఇబ్బందిగా "నమస్తే!"అని—"మీరెవరో గుర్తించలేకుండా ఉన్నాను—" అంది.

ఆమెవద్ద చనువును వ్యక్తపరచడానికి నాకు కాస్త సంకోచంగానేఉంది. ముఖంలో అన్నీ శాంతపోలికలే కనబడుతున్నా—కట్టూ, బొట్టూ, తీరుతెన్నులలో—శాంతకు, ఆమెకూ—చాలా భేదముంది—" మీకుశాంత తెలుసా?" అనడిగాను.

"శాంతా? ఆమె ఎవరు?" అందామె ఆశ్చర్యంగా.

ఆ మాటలు వింటూంటే ఆమే తప్పక శాంత అయి ఉండాలని నాకు బాగా అనిపిస్తోంది. కానీ ఎక్కడా అందుకు అవకాశం కనబడ్డంలేదు. నేను సూటిగా ఆమె వైపుచూస్తూ—"శాంత అంటే అచ్చం మీకులాగే ఉంటుంది. బహుశా మీరే ననుకుంటాను—" అన్నాను.

ఆమె బాగా తడబడింది—"ఏమో నాకు ఆ శాంతాతెలీదు, మీరూతెలీదు—" అంది విసుగును అభినయిస్తూ.

ఈ సారి నేను కాస్త సీరియస్‌గా ముఖంపెట్టి—"మీరు తప్పక నాతో వచ్చి కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చుకోవలసి ఉంటుంది. మీరందుకు అంగీరించని పక్షంలో నెక్స్టు స్టేషన్లో పోలీసుల సహాయంతో నేననుకున్నది సాధించగలను—"అన్నాను.

ఈ పర్యాయం మా సంభాషణ చుట్టూ ఉన్నవారిని కూడా ఆకర్షించింది. ఆమె కాస్త కంగారును ప్రదర్శిస్తూ—""ఎవరు మీరు? నన్నెందుకిలా వేధించదల్చుకున్నారు?"

"నా పేరు రాజు. చాలామంది నన్ను డిటెక్టివ్ రాజనికూడా
ంటారు. ఒక విచిత్రమైన పోలీసు కేసు విషయంలో మిమ్మ
్నకొన్ని ప్రశ్నలడగవలసి ఉంది. అందుకే నాతో రమ్మంటు
్షను—"అన్నాను.

10

"అరే! శాంతమ్మగారు" అన్నాడు ప్రసాద్.

"వీడెవరో మీకు తెలుసా?" అనడిగాను.

"బహుశా మీ ఇంట్లో పని కుర్రవాడనుకుంటాను—"
ందామె.

నేను అసహనంగా పళ్ళు పిండుకున్నాను. ఆమె శాంతయేనవి
ఊ క్షణానికీ నాకు బాధ అవుతోంది. అదే నిజమైతే ఏదో
ద మిస్టరీ ఉంది. అది నేను సాధించాలంటే ఈమెను కూడా
ధించాలి—ఎలాగో అలా తనే శాంత అని ఆమెచేతచెప్పించాలి.

ఆమెను పూర్వం శాంత ఉండేగదిలోనికి తీసుకువెళ్ళాను.
క్కడ పెట్టెలోనుంచి శాంత ఒదిలివెళ్లిన లాకెట్ గొలుసు
ి—"ఇది శాంతకోసమని నేను కొన్నది. మొదటిసారి ఈ
లుసు నేను తెచ్చినపుడు ఆమె స్వయంగా నన్నే అలంకరించ
ంది—" అని నేనామెను సమీపించి ఆమె మెడలో ఆ గొలుసు
ంకరించాను. ఆమె వణుకుతోంది.

"మీ పేరు శాంతకాదు. అయినా కొంతకాలంపాటు మిమ్మ
'శాంతా' అనే పిలుస్తాను—శాంత నాతో ఏమందోతెలుసా—
నం కాబోయే భార్యా భర్తలం. అందుకే మీకు నేను నువ్వు
కు మీరు మీరు—' అంది. అందుకే నేను మిమ్మల్ని నువ్వు
ేపిలుస్తాను." అన్నాను. గద్గద మవుతున్న నా గొంతును
ువు చేసుకునేందుకు ప్రయత్నిస్తూ—"శాంతా! నువ్వు నాతో
పినది కేవలం నెలరోజులు మాత్రమే అయినా నన్ను

పూర్తిగా నీవాకిని చేసుకున్నావు. నేను నిన్ను గుర్తు పట్టాను. అందుకే పోలీసుల పేరుతో భయపెట్టి నా దగ్గరకు తీసు కొచ్చాను. నా కళ్లముందు జరిగిన నీ ఆత్మహత్య వెనుక ఏ రహస్యమైనాఉండనీ అదేమిటని నేను నిన్నడగను. కానీ శాంతను కాదని మాత్రం అని నా గుండెలు బ్రద్దలు చేయకు—" అంటూ నేనామెను ఆవేశంగా దగ్గరగా తీసుకున్నాను.

"వదలండి" అంటూ ఆమె నన్ను విదిలించుకుంది.

"నేను నిన్ను వదలను. నువ్వు నన్ను వదిలించుకుందుకు ప్రయత్నిస్తే పోలీసుల సహాయం నా కుండనేఉంది—"అన్నాను.

పెనుగులాడ బోయిన ఆమె ఆగిపోయింది. పోలీసులంటే ఈమె భయపడుతోందన్న విషయం నాకు ట్రయినులోనే స్పష్టమయింది. ఏ నేరమూ చెయ్యకపోతే తనే ధైర్యంగా పోలీస్ స్టేషనుకు రాగలిగి ఉండేదికదా!

11

శాంత పెట్టిలోంచి నేనామెకనికొన్న గులాబీ చీర తీశాను. ఒక చిన్న కాగితం సంచీలో దానిని పెట్టి "నాతోపద" అన్నా నామెతో.

ఇద్దరం చేయీ చేయీ పట్టుకుని ఒక బట్టల షాపులోనికి వెళ్ళాం. నేను కావాలనే కొంచెం ఆమెకు వెనుక బడ్డాను. ఆమె అప్రయత్నంగా షాపులో ఇదివరకు మేమువెళ్లే చోటుకు దారితీసింది. షాపువాడామెను గుర్తుపట్టి "నమస్కారం అమ్మ గారూ!" అన్నాడు. నేను కాస్తముందుకు వెళ్ళి కాగితం సంచీ లోంచి చీర బయటకు తీశాను—"ఇలాంటిదే మరో చీర కావాలి—" అన్నాను.

షాపువాడు చీరనందుకుని పరీక్షగా చూసి—"ఇది మీరు అమ్మగారికని ముచ్చటపడి మా షాపులోనే కొన్నారు. మీ ఎన్ని

కను నేను మెచ్చుకున్నాను. కూడా. ఇప్పుడు ఇంకా మంచి మోడల్సు వచ్చాయి. ఒకలాంటివే రెండెందుకు? మరొక కొత్త డిజైను చూపిస్తానుండండి.—"అన్నాడు.

షాపువాడిదగ్గర ఈ చీరలేదని నాకర్థమైంది—"ఇది అమ్మ గారికికాదు. నా చెల్లెలికోసం కొందామని వచ్చాను. మీ దగ్గర ఉంటే ఇలాంటిదే మరో చీర కావాలినాకు—" అన్నాను.

షాపువాడి దగ్గర ఆ చీరెలు మరిలేవని తెలిశాక నేనామెను తీసుకొని జోళ్ల షాపుకు వెళ్లాను. అక్కడ ఇదివరకటిలాంటి జోళ్లజతను ఆమెకు ఎన్నిక చేశాను. జోళ్లామెకాలికి ఎక్క లేదు. నేను పూర్వపు విధంగానే ప్రయత్నించి ఆమెకాలికి జోళ్ళు సరిపడేలా చేయగలిగాను. అంతసేపూ ఆమె ఇబ్బందిగానే ప్రయత్నించి ఆమెకాలికి జోళ్లు సరిపడేలా చేయగలిగాను. అంతసేపూ ఆమె ఇబ్బందిగానే ఉంది.

నేనామెను అంజనేయస్వామి కోవెలకూ, పార్కుకూ, చరిత్ర ప్రసిద్ధి కెక్కినకొండ దగ్గరకూ తీసుకు వెళ్ళాను. ఆమెకా ప్రదేశాలన్నీ తెలిసినవేనని నేనూహించగలిగాను. కానీ విచిత్ర మేమిటంటే పూర్వం ఉండేచోట హంసబొమ్మ ఉన్న ఆ కొయ్యా పలకలేదు!

నేనామెతో అన్నాను—"నిన్ను అందరూ శాంతగా గుర్తి స్తున్నారు. నువ్వు నిజంగా శాంతవే!"

ఆమే నవ్వి—"పోనీ నేను శాంతనే అనుకోండి. అందువల్ల నాకు వచ్చిన ఇబ్బంది ఏమీలేదు. కానీ నేను శాంతను కాదనీ జ్యోతిననీ నేను ఏకంటెబాగా ఋజువుచేసి నిరూపించగలను. మీరు నాతో మా ఊరికి వస్తారా?" అంది.

"నువ్వు చెప్పేదీ నీ ఊరుకావచ్చు. నువ్వంటూన్నదే నీ పేరు కావచ్చు. కానీ నీదంటున్న ఊరిలోని వంటున్న పేరుతో ఉండే

ఒక అమ్మాయి నెల రోజులపాటు అక్కడ లేదనీ ఇక్కడనాతో వుందన్న నిజం బహుశా నేనూ రుజువు చేయగలనను కుంటాను'' అన్నాను.

ఆమెకు భయం వేస్తున్నట్లు ముఖం పెట్టింది—'' మీ రెందుకు నన్ను వేధిస్తున్నారో నా కర్థం కావడంలేదు. నా అందాన్ని చూసి భ్రమపడినన్నిలా బెదిరించి లొంగదీసుకుందా మని అనుకునే పక్షంలో నేను ఏ బెదరింపూ అవసరంలేకుండానే లొంగిపోయేటంత అందం మీకుంది. మిమ్మల్ని వివాహం చేసు కునేటందుకు నాకభ్యంతరం ఉంటుందని అనుకోవడం కేవలం మీ తెలివితక్కువే.''

''కావచ్చు. కానీ నాకు కావలసింది జ్యోతికాదు. శాంత! నువ్వు శాంతవా? జ్యోతివా? లేక ఇద్దరూ ఒకటేనా? అన్నది నాకు తెలియాలి. అప్పుడే వివాహంగురించి నేనాలోచించగలుగు తాను—''అన్నాను.

ఆమె మాట్లాడలేదు. ఏమిటో ఆలోచిస్తోంది.

నెమ్మదిగా ఇంటికి బయలు దేరాం.

12

''ఈ రోజు మనం మన దూత దగ్గరికి వెడదాం—'' అన్నాను.

''సరే! మీరు ఎక్కడికంటే అక్కడికే'' అందామె.

నేనేమీ వివరించలేదు. ఇద్దరం మళ్ళీ ఆకొండ దగ్గరకు బయల్దేరాం. ఆమె నన్ను ఏమీ ప్రశ్నించలేదు. నేను మాత్రం అప్రమత్తుడినై ఆమె ప్రతికదలికమా గమనిస్తూ వెడుతున్నా ము. ఆమె వేగంగా మెట్లెక్కడానికి ప్రయత్నిస్తున్నట్లుగా నాకు తోచి నేనామెనడుంచుట్టూ చేతులు పోనిచ్చి గట్టిగా పట్టుకునే ఉన్నాను—''ఇలా పైకి వెడుతూంటే చాలా బాగుంది

టుందికదూ!'' అన్నాను.

ఆమెకు నచ్చలేదని నేనూహించగలను. నా బారినుండి తప్పించుకోడానికి ఈ మెట్లెక్కడమే సదవకాశమని ఆమెకు తెలిసేఉండాలి. అందుకే నేను పూర్తి జాగ్రత్తలో ఉన్నాను. ఆమెకు నన్ను వదలించుకునే అవకాశం రావడంలేదు. ఇద్దరం మెట్లెక్కుతున్నాం. క్రమంగా నడుస్తూ మేము హంసబొమ్మ ఉండే పక్కదారిని పట్టించుకోకుండా పైకే వెడుతున్నాం. ఆమె ఆ ప్రాంతంలో ఒకసారి ఆగి ఏదో అడగబోయి మానేసింది. మొదటిసారిగా మేము అంతకు మించి కొండపైకి వెళ్ళడం చేస్తున్నాం.

మేమిద్దరం మెట్లెక్కుతూనే ఉన్నాం. చాలావరకూ పైకి వచ్చాక ఒక చదునైన ప్రాంతంలో ఆమె —''ఇంక నడవలేకుండా ఉన్నాను. ఒక క్షణం విశ్రాంతి కావాలి—'' అని ఆగిపోయింది. అంతవరకూ నా చేయి ఆమె నడుం చుట్టూ ఉంది. అప్పుడే ఆమె రెండుచేతులూ నా నడుంచుట్టూ పెనవేసుకున్నాయి. రెప్పపాటు క్షణంలో ఆమె నా పెదవులమీద బలంగా ముద్దు పెట్టుకుంది.

ఆ అనుభవం మరువలేను. నాతనువల్లా పులకరింతకలిగింది. తియ్యటి ఆ ముద్దు మరోసారి కావాలనిపించి నేను నా రెండు చేతులతో ఆమెను బలంగా కౌగలించుకుని విపరీతమైన ఆవేశపు బలంతో ముద్దు పెట్టుకున్నాను.

ఒక్క క్షణం నన్ను మత్తు ఆవహించింది. నా చేతి పట్టు సడలింది. అంతే! ఆమె నన్ను విదిలించుకుని మెట్లపైకి పరుగెట్టింది. నేను త్వరగా అడుగులువేసి చేయిజాపి ఆమెజడను అందుకుని లాగ గలిగాను. ఫలితంగా ఆమె నామీద పడింది. వెంటనే ఆమె చేయిగట్టిగా పట్టుకుని—''నా పేరు రాజా.

అంతా నన్ను డిటెక్టివ్ రాజంటారు. నన్ను మోసగించి పారిపోవడం నువ్వనుకున్నంత సులభంకాదు. ఇప్పుడు చెప్పు-ఎవరు నువ్వు? నా జీవితంలో ఎందుకు ప్రవేశించావు? శోభ నాద్రికీ నీకూ సంబంధమేమిటి?'' అన్నాను.

"మీరడిగే ప్రశ్నలకు వేటికీ కూడా నా దగ్గర సమాధానం లేదు—'' అందామె పెంకిగా.

నేను వికటంగా నవ్వాను—"నాకిప్పుడు జరిగినదంతా తెలిసి పోయింది. ఒక్కసారి నీ నోట విని ధృవపర్చుకోవాలని ఉంది నువ్వు శోభనాద్రి భార్యవుకాదు ఆ రోజు రాత్రి మనం శోభ నాద్రి ఇంటికి వెళ్ళినప్పుడు ఏం జరిగిందో ఇప్పుడు నేను నీక. చెబుతాను. నాతో సహకరిస్తే నీకు శిక్ష తగ్గుతుంది. అబద్ధ మాడ్డానికి ప్రయత్నిస్తే నేను నిన్ను పోలీసుల పరం చేయవలసి ఉంటుంది. నిజం చెప్పించడానికి పోలీసుల వలంభించే పద్ధతుల గురించి వినే ఉంటావు. నావంటి వాడి దగ్గర నిజం ఒప్పు కుంటే నీకా శ్రమ తప్పుతుంది.''

ఆమెలో కలవరం కనబడింది. "నిజం చెబుతాను—''అం దామె. "నన్ను శోభనాద్రి తన భార్యగా మీ దగ్గర నటించ వలసిందిగా చెప్పాడు. అందుకు నాకు డబ్బు బాగాముట్టింది—'

నేను మొదలెట్టాను. "ఆ రోజు రాత్రి నువ్వు బాతురూం వంకతో మెట్లెక్కబోయావు. ఇలా—"అంటూ ఆమె చెయ్యి పట్టుకుని నేను మెట్లెక్కసాగాను. "అప్పుడు నేను నీవెంట బడ్డాను. అయితే నువ్వు పరుగెట్టావు—''అంటూ ఆమెచేయి వదిలాను. ఆమె పైకి పరుగెత్తింది. నేను వెనకాలే నెమ్మదిగ అనుసరించసాగాను. ఆమె కొండపైకి చేరుకుంది. నేను ఒక నిముషం వ్యవధితో ఆమెను చేరుకున్నాను. నన్ను తప్పించుకు పోవడానికి ఆమె ఇక ప్రయత్నించదని నాకు రూఢిఅయింది.

"చెప్పు. అప్పుడేం జరిగింది?" అన్నాను.

ఆమె తటపటాయిస్తోంది. నేనామెను మళ్లీ చేయి పట్టు
ని ఆలయం ఆవరణ చుట్టూ ఉన్న పిట్టగోడ దగ్గరకు
మెను నడిపించాను. రెండు చేతులతో ఆమెను నడుమువద్ద
ట్టుకొని పైకెత్తి ఆ పిట్టగోడపై నిలబెట్టాను. "చెప్పు ఆ
జు రాత్రి మేడమీద ఏం జరిగింది?"

ఆమె నిలువెల్లా వణికిపోతోంది—"నేను పైకి వెళ్లేసరికి
భద్రి మేడ టెర్రేస్‌మీద పిట్టగోడపై తన భార్యను
వే విధంగా నిలబెట్టి సిద్ధంగా ఉన్నాడు. మాట్లాడడానికి
ల్లేకుండా ఆమె నోరు నొక్కేశాడు. నన్ను చూడగానే ఆయన
న భార్యను క్రిందకు తోసేశాడు. ఇదీ జరిగినది. మీకు నేను
ంతా నిజమే చెప్పాను. నన్ను మీరే రక్షించాలి. డబ్బుకు ఆశ
డి ఒక వ్యక్తికి ఒక నిండుప్రాణాన్ని హత్య చేయడానికి సహక
ంచాను......" అని ఆమె ఏడుస్తూ నా పాదాల మీద పడి
యింది.

—అయిపోయింది—

(ఈ కథ హిచ్ కాక్ చిత్రం 'వెర్టిగో' ఆధారం)